# సంక్రాంతి శోభ


పావగడలో ప్రథమ బహుమతికి ఎంపికైన ముగ్గు


పెనుకొండలో భోగి మంటల వద్ద నృత్యం చేస్తున్న దృశ్యం


మడకశిర మార్కెట్‌లో అనుప, వేరుశనగ, గెణసు గడ్డలు కొనుగోలు చేస్తున్న ప్రజలు


హిందూపురం టౌన్: భోగి మంటలు వేసి సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

**మడకశిరరూరల్:** సంక్రాంతి పండుగను ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకోవడానికి ప్రజలు అన్నీ సిద్ధం చేసుకున్నారు. మడకశిర మార్కెట్‌లో ఆదివారం గెనుసుగడ్డలు, చెరకు, అనపకాయలు, వేరుశనగ కాయలు ప్రజలు కొనుగోలు చేశారు. మహిళలు ఇళ్ల ముందు ముగ్గులు వేయడానికి రంగులను కొనుగోలు చేశారు.

**అమరాపురం:** మండలంలో భోగి పండుగను ప్రజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం యువతీ యువకులు, చిన్నారులు భోగి మంటలు వేసి, చుట్టూ తిరిగారు.

**ఉత్సాహంగా ముగ్గుల పోటీలు**

**పావగడ:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని సాయి నగర్ లే అవుట్ లో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలు రసవత్తరంగా సాగాయి. ఈ పోటీల్లో 58 మంది మహిళలు, యువతులు పాల్గొన్నారు. స్థానిక హెల్ప్ సొసైటీ, షిర్డీ సాయిబాబా ఆలయ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించిన ఈ పోటీల్లో ప్రథమ బహుమతి తన్మయ్ లక్ష్మి, ద్వితీయ బహుమతి నేత్రావతి, తృతీయ బహుమతి నీతూ ప్రవీణ్ సాధించారు. విజేతలకు నగదు బహుమతితో పాటు జ్ఞాపిక అందించారు. కార్యక్రమంలో హెల్ప్ సొసైటీ అధ్యక్షుడు మానం శశికిరణ్, షిర్డీ సాయిబాబా ఆలయ సమితి అధ్యక్షుడు గొర్తి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**పెనుకొండ:** మండలంలో ఆదివారం భోగి వేడుకలు కోలాహలంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు, యువతీ యువకులు, చిన్నారులు భోగి మంటల నడుమ నృత్యాలు చేశారు. తెలుగు వారి సంప్రదాయం ఉట్టిపడేలా పాటలు పాడుతూ సంక్రాంతికి స్వాగతం పలికారు. అనేక గ్రామాల్లో డీజేలతో పాటలు పాడుతూ నిర్వహించడం విశేషం

**పెనుకొండ రూరల్:** గుట్టూరు గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామానికి చెందిన పల్లవ రాజు ముగ్గుల పోటీలను నిర్వహించారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన తన్విక, శివాని, అరుణకు బహుమతులు అందజేశారు. అనంతరం భోజన వసతిని ఏర్పాటు చేశారు.

**హిందూపురం టౌన్:** పట్టణంలోని మోడల్ కాలనీలో మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ డైరెక్టర్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. భోగి మంటలు వేసి సంక్రాంతి పాటలకు కోలాటం ఆడుతూ సందడి చేశారు. అనంతరం గోపూజ నిర్వహించారు. మన సంస్కృతి సాంప్రదాయాలను తూచా తప్పకుండా పాటిస్తూ దేశ రక్షణ, ధర్మ రక్షణలో నిరంతరం ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అంజలి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రవితేజారెడ్డి, బీజేపీ పట్టణాధ్యక్షుడు నగేష్, నాయకులు శ్రీరాములు, శిరీష, నిర్మల దేవి, డల్లేవ్వర్, మూర్తి, హనుమంతప్ప తదితరులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### ఘనంగా వడ్డె ఓబన్న జయంతి


కేక్ కట్ చేస్తున్న యువకులు

**రొళ్ల:** మండలంలోని సోమఘట్ట బోవి కాలనీలో ఆదివారం సాయంత్రం వడ్డె ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న చిత్ర పటానికి పూజలు చేశారు. తర్వాత పూల మాలలు వేసి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వడ్డె ఓబన్న అడుగు జాడల్లో నడుద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రవికుమార్, రామక్రిష్ణ, బాబు, చౌడప్ప, హనుమంతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

### జ్యోతుల ఉత్సవం రేపు

**రొళ్ల:** మండలంలోని కె.గొల్లహట్టిలో మంగళవారం బేవినహళ్లి కరియమ్మదేవికి జ్యోతుల ఉత్సవాన్ని నిర్వహించనున్నట్లు సర్పంచ్ కరియమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు దొడ్డయ్య, రవికుమార్, గ్రామపెద్దలు ఆదివారం తెలిపారు. వేడుకలకు వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన గ్రామస్తులు గ్రామానికి చేరుకున్నారు.

### నేటి నుంచి సుబ్రహ్మణ్య షష్టి

**పరిగి:** పరిగి, పైడేటి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాల్లో సోమవారం నుంచి మూడు రోజుల పాటు షష్టి వేడుకలు నిర్వహిస్తున్నట్లు సుబ్రహ్మణ్యేశ్వర సేవా సమితి, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. తొలి రోజున సాయంత్రం గంగపూజ, హోమాలు, ఆరాధనలు, ప్రత్యేక పూజల అనంతరం ధ్వజారోహణం ఉంటుందన్నారు. మంగళవారం సుబ్రహ్మణ్య స్వామి రథోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. చివరి రోజున బుధవారం సత్యనారాయణ స్వామి పూజ, మంగళహారతి, తీర్థ ప్రసాదాల వినియోగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### లారీ బోల్తా



**మడకశిర:** పట్టణ సమీపంలోని బైపాస్ రోడ్డులో ఆదివారం ఉదయం ఓ లారీ బోల్తా పడింది. మడకశిర ప్రాంతం నుంచి కర్ణాటక రాష్ట్రం తుమకూరుకు వేరుశనగ పొట్టు సంచులను నింపుకుని వెళుతుండగా అదుపుతప్పి లారీ బోల్తా పడింది. అయితే ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

### 'నొళంబవాడీ' పుస్తకావిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ ఈరన్న తదితరులు

**అమరాపురం:** మండలంలోని హేమావతిలో ఉన్న సుప్రసిద్ధ శైవక్షేత్రం హెంజేరు సిద్దేశ్వర స్వామి చరిత్రను వివరిస్తూ సిద్దగిరి శ్రీనివాస్ రాసిన నొళంబవాడీ పుస్తకాన్ని ఎంపీపీ ఈరన్న, అర్చకులు ఆదివారం ఆవిష్కరించారు. ముందుగా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు నాగరాజు, గోవిందరాయ, రామాంజనేయులు, సిద్దేశ్వర, నాయకులు అంబరీష్, అర్చకులు పాల్గొన్నారు.

### గ్రామాల్లో 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర'


మాట్లాడుతున్న సెంట్రల్ సీడ్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి

**లేపాక్షి:** మండలంలోని కల్లూరు, నాయనిపల్లి పంచాయతీల్లో ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ రత్నమ్మ, ఈఓఆర్డీ శివన్న, సుబ్రహ్మణ్యం, నాయకులు బద్రి, గోవిందరెడ్డి, నాగభూషణ, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### లహరికి అభినందన

**ముదిగుబ్బ:** ఇటీవల విడుదలైన ఎస్ఐ ఫలితాల్లో ముదిగుబ్బకు చెందిన యువతి లహరి ఉద్యోగానికి ఎంపికై ంది. ఆదివారం శాంతి ఆనంద స్కూల్‌లో 1994–95 పదో తరగతి పూర్వవిద్యార్థులు లహరిని పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ బొగ్గు సురేష్, డేగల కిషోర్, చంద్రానాయక్, చంద్రమోహన్, హుస్సేన్, ప్రసాద్, జగన్ మోహన్‌రెడ్డి, గురుప్రసాద్, సాగర్‌రెడ్డి, ముష్కిన్‌వలి, రమేష్‌బాబు, రజనీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పక్షపాతి జగనన్న


శేషాపురంలో మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీచరణ్

• మంత్రి ఉషశ్రీచరణ్

**రొద్దం:** సంక్షేమ పథకాల్లో మహిళలకు పెద్ద పీట వేసి సీఎం జగనన్న మహిళా పక్షపాతిగా నిలిచారని స్త్రీ శిశు సంక్షేమ మంత్రి, వైఎస్సార్ సీపీ పెనుకొండ సమన్వయకర్త ఉషశ్రీచరణ్ అన్నారు. ఆదివారం కే మరువపల్లి, కలిపి, శేషాపురం, ఎస్సీకాలనీ, బూదిపల్లి, పి.రొప్పాల, పి.కొత్తపల్లి, చెరుకూరు, లక్సానిపల్లి, ఎల్ తిమ్మాపురం, చిన్నమంతూరు, దండేపల్లి తదితర గ్రామాల్లో మంత్రి పర్యటించారు. ఆయా గ్రామాల్లో మంత్రికి ప్రజల నుంచి ఘన స్వాగతం లభించింది. శేషాపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ జగనన్న మహోన్నతమైన పాలన అందిస్తున్నారన్నారు. ప్రతి గడపలో పెద్ద కొడుకుగా జగనన్నను ప్రజలు ఆరాధిస్తున్నారన్నారు. రాబోవు రోజుల్లో జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాలని మహిళలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారని వివరించారు. టీడీపీ నేతలు తాము అధికారంలోకి వస్తే ఏదేదో ఇస్తామని మాట్లాడుతున్నారని, టీడీపీ 14 ఏళ్ల పాలనలో ప్రజా సంక్షేమంపై ఎందుకు ఆలోచన చేయలేదని ప్రశ్నించారు. జగనన్న అమ్మఒడి ఇస్తుంటే దానిని కాపీ కొట్టి ముగ్గురు, నలుగురు ఉన్నా ఇస్తామంటున్నారని, ఇది సమ్మతమా అని నిలదీశారు. ప్రతి ఒక్కరికీ మంచి చేయాలని జగనన్నకు మనసులో ఉంది కాబట్టే నాడు–నేడు ద్వారా పాఠశాలలు, ఆస్పత్రులను బాగు చేయడంతోపాటు గ్రామాల్లో వైఎస్సార్ క్లినిక్‌లు ఏర్పాటు చేశారన్నారు. పేదలందరికీ ఇంటి వద్దే వైద్యం అందించేలా ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. రైతుల కోసం ఆర్బీకేలు, గ్రామాల్లో సేవలు అందేలా గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేశారన్నారు. సంక్షేమం, అభివృద్ధి కావాలంటే జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. తనను ఆదరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎంపీపీ చంద్రశేఖర్, జెడ్పీటీసీ పద్మావతి, స్థానిక సర్పంచులు కదిరమ్మ, అశ్వత్థమ్మ, సుభాషిణి, సుబ్బమ్మ, ఎంపీటీసీలు నాగమ్మ, వనజ, గంగమ్మ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసులు, సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీనారాయణరెడ్డి, మండల కన్వీనర్ బి.తిమ్మయ్య, పెనుకొండ కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు మారుతిరెడ్డి, గోరంట్ల శివారెడ్డి, ముఖ్యనేతలు అక్కులప్ప, ఎన్ నారాయణరెడ్డి, సి.నారాయణరెడ్డి, లక్సానిపల్లి మాధవరెడ్డి, శేషాపురం సుధాకార్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, రాజ్‌గోపాల్‌రెడ్డి, రాజారెడ్డి, నరేంద్ర, శివరాజు తదితరులు పాల్గొన్నారు.

### ఫైనల్‌కు చేరిన హులికుంట, అగళి జట్లు


టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**రొళ్ల:** మండలంలోని హులికుంట గ్రామంలో సంక్రాంతిని పురస్కరించుకుని 'హులికుంట యూత్ క్రికెట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో శనివారం రెండో రోజు టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నీ సాగింది. టోర్నమెంట్‌లో రెండు రోజులుగా మొత్తం 22 జట్లు పాల్గొనగా ఇందులో హులికుంట, అగళి జట్లు ఫైన్ మ్యాచ్‌కు చేరుకున్నాయి. దీంతో ఆదివారం సాయంత్రం ఫైనల్ మ్యాచ్‌కు జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు టాస్ వేశారు. అయితే చీకటి పడడంతో ఫైనల్ మ్యాచ్‌ను సోమవారానికి వాయిదా వేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

### అనారోగ్యంతో విశ్రాంత వీఆర్ఓ మృతి


మృతదేహానికి నివాళులర్పిస్తున్న శ్రీచరణ్, నాయకులు

**రొద్దం:** ఆర్ మరువపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత వీఆర్ఓ సోమశేఖర్‌రెడ్డి(72) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మంత్రి ఉషశ్రీచరణ్ భర్త శ్రీచరణ్ గ్రామానికి చేరుకుని సోమశేఖర్ రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎంపీపీ చంద్రశేఖర్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆర్‌పి రవిశేఖర్ రెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, మారుతిరెడ్డి, రాజ్‌గోపాల్‌రెడ్డి, రాజారెడ్డి, గోరంట్ల శివారెడ్డి తదితరులు ఉన్నారు.

### వృద్ధురాలి అదృశ్యం


గోవిందమ్మ

**మడకశిరరూరల్:** మండలంలోని కదిరేపల్లికి చెందిన వృద్ధురాలు గోవిందమ్మ (70) కనబడటం లేదని ఆదివారం సాయంత్రం కుమారుడు, ఎంపీటీసీ సభ్యుడు నరసింహమూర్తి ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు.. ఇటీవల ఆమె హెచ్ఆర్ పాళ్యం గ్రామంలోని కుమార్తె ఇంటికి వెళ్లింది. ఈ నెల 12న సాయంత్రం నుంచి కనబడటం లేదు. రెండు, మూడు రోజులుగా బంధువుల ఇళ్లు, చుట్టు పక్కల గ్రామాల్లో గాలించినా ఫలితం లేకపోయింది. కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. ఆచూకీ తెలిస్తే 9490112475 నంబర్‌కు సమాచారం అందించాలన్నారు.

### వ్యక్తికి గాయాలు

**రామగిరి:** నసనకోట సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో హరి అనే వ్యక్తికి గాయాలయ్యాయి. గ్రామస్తులు తెలిపిన మేరకు.. కళ్యాణదుర్గానికి చెందిన హరి రామగిరిలో కిరాణాషాపు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. సంక్రాంతి పండుగకు ద్విచక్ర వాహనంపై కళ్యాణదుర్గానికి బయల్దేరాడు. మార్గంమధ్యలో నసనకోటలో వాహనం అదుపుతప్పి బోల్తా పడ్డాడు. తలకు గాయం కావడంతో గ్రామస్తులు 108లో అనంతపురం ఆస్పత్రికి తరలించారు.

# అలరారుతున్న ద్వి భాషా సంస్కృతి


వేడుకలను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి వెంకట రమణప్ప

**పావగడ:** ద్వి భాషా సంస్కృతితో పావగడ అలరారుతోంది. కన్నడ భాష జతలో తెలుగు భాష సమ్మిళితమైందని, భాష ఒకటే కాకుండా భావనలు, బాంధవ్యాలు ఒక్కటై ఇక్కడి ప్రజలు కలసి మెలసి జీవిస్తున్నారని కన్నడ అధ్యాపకుడు డాక్టర్ హెచ్ కే నరసింహమూర్తి అన్నారు. తాలూకాలోని రంగసముద్రం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన వైఎన్ హొసకోట హోబళి రెండో కన్నడ సాహిత్య సమ్మేళన వేడుకల్లో ఆయన మాట్లాడారు. కన్నడ భాషాభివృద్ధికి కన్నడ పర సంఘాలు కృషి చేయాలన్నారు. మాజీ మంత్రి వెంకటరమణప్ప మాట్లాడుతూ కన్నడ భాష కోసం పోరాడుతున్న వ్యక్తులు తమ పిల్లల్ని కన్నడ మాధ్యమంలో చదివించాలన్నారు. జిల్లా కసాప అధ్యక్షుడు సిద్ధల లింగప్ప మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కన్నడ భాషే సార్వ భౌమ భాష అని అన్నారు. అనంతరం సమ్మేళనం అధ్యక్షుడు అంతరగంగ శంకరప్పను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన వివిధ కళా రూపాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో చరిత్ర పరిశోధకుడు చెలువ రాజన్, తాలూకా కసాప అధ్యక్షుడు కట్టా నరసింహమూర్తి, హోబళి అధ్యక్షుడు హోమా నాగరాజు, తిప్పేరుద్రస్వామి, రుద్రముని, బసవరాజు పాల్గొన్నారు.